క్లుప్తంగా

స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల పంపిణీ



విద్యార్థులకు చిత్రపటాలు పంపిణీ చేసిన పెండెం కృష్ణకుమార్

చివ్వెంల : మండల పరిధిలోని ఐలాపురం గ్రామశివారులోని గిరిజన బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం సూర్యాపేట పట్టణానికి చెందిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ అవార్డు గ్రహీత పెండెం కృష్ణకుమార్ విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తల చిత్రపటాలతో పాటు, ఆట వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంజుల, ఉపాధ్యాయులు అరుణ, బేబీ రాణి, మాధవి, లత, కృష్ణయ్య, జ్యోత్స్న, సంధ్య, భాగ్యరేఖ, శైలజ, రజిత తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఈనెల 2న వరంగల్‌కు చెందిన శరత్ మాక్సీ విజన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం మండల, అధ్యక్ష కార్యదర్శులు దండా శ్యాం సుందర్ రెడ్డి, సుధగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్ కార్డుతో వచ్చి ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాణ్యతండాలో స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవం



స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

అర్వపల్లి : మండల పరిధిలోని నాణ్యతండాలో శనివారం స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు వీధులు, మురుగు కాలువలను శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో మహిళలు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి కుంభం కావ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 15న కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలను ఈనెల 15న యూనియన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు కూరెళ్ల మనోహరాచారి, పోతుగంటి వీరాచారి, భరతాచారి, గోవిందాచారి, శ్రీనివాసాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలకు నూతన సభ్యత్వాలు, అలాగే సభ్యత్వాల రెన్యువల్ చేయనున్నట్లు, సభ్యత్వం ఉన్న వారికే ఓటు వేసే హక్కు కల్పించనున్నట్లు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపల్ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంద పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌బాబు, ఐతె శ్రీనివాస్, మురళీ, గణేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సంపద వనాలను కాపాడుకోవాలి



సంపద వనంలో మొక్కలకు నీళ్లు పోయిస్తున్న కార్యదర్శి, టీఏ

అర్వపల్లి : మండలంలోని ఎస్సారెస్పీ కాల్వల వెంట ఉపాధిహామీ పథకంలో ఏర్పాటు చేసిన సంపద వనాలను ప్రజలు కాపాడుకోవాలని రామన్నగూడెం పంచాయతీ కార్యదర్శి ఉపేందర్‌రావు, ఉపాధిహామీ టీఏ దీపిక కోరారు. శనివారం మండలంలోని రామన్నగూడెంలో సంపద వనంలో మొక్కలకు నీళ్లు పోయించి సస్యరక్షణ పనులు చేపట్టారు. ఉపాధిహామీలో గ్రామంలో రెండు సంపద వనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వనసేవకులు, కూలీలు పాల్గొన్నారు.

పాత గోడలపై.. కొత్త స్లాబ్!

- రామన్నగూడెం గ్రామపంచాయతీ భవనానికి రూ.5లక్షలు మంజూరు
- నూతనంగా నిర్మించకుండా పగుళ్లు బట్టిన పాత పిల్లర్లపైనే స్లాబ్ వేసేందుకు సన్నాహాలు
- నూతన భవనం నిర్మించాలని గ్రామస్తుల డిమాండ్



స్లాబ్ మాత్రమే తొలగించిన పంచాయతీ కార్యాలయ భవనం



రామన్నగూడెంలో పెచ్చులూడుతున్న పంచాయతీ భవనం పిల్లర్

ఆత్మకూర్ (ఎస్) : పాత గోడలపై కొత్తగా స్లాబ్ వేసి పంచాయతీ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నారు పంచాయతీరాజ్ అధికారులు. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. దీంతో భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో నూతన భవనం నిర్మించకుండా కేవలం స్లాబ్‌ను మాత్రమే తొలగించి నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. శిథిలావస్థకు చేరిన ఈ భవనం స్లాబ్‌ను మాత్రమే పగులగొట్టారు. పిల్లర్లు, గోడలను తొలగించకుండా అలాగే నూతనంగా స్లాబ్ పోయాలని ప్రయత్నిస్తున్నారు.

పగుళ్లుపట్టిన పిల్లర్లు..

ఈ భవనం నిర్మించి చాలా సంవత్సరాలు కావడంతో ప్రభుత్వం రూ.5లక్షల నిధులు మంజూరు చేసింది. అయితే నూతన భవనాన్ని నిర్మించకుండా తూతూమంత్రంగా పనులు చేపట్టేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా పిల్లర్ల అక్కడక్కడ పగిలి పెచ్చులు ఊడిపోతున్నాయి. గోడలు అంతంత మాత్రంగానే నాణ్యతగా లేకపోయినా ఇవేమీ పట్టించుకోకుండానే కేవలం స్లాబ్ వేసి చేతులుదులుపుకునే ఆలోచనలో ఉన్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పిల్లర్లు, గోడలు నాణ్యతగా ఉంటే నూతన భవనం ఎందుకు నిర్మించాల్సి వస్తుందని ప్రశ్నించారు. నూతన భవనానికి నిధులు సరిపోకపోతే ప్రస్తుతం విడుదలైన రూ.5లక్షలకు తోడుగా మరిన్ని నిధులను తెప్పించి నూతన భవనాన్నే నిర్మించాలని కోరుకుంటున్నారు. లేదంటే స్లాబ్ వేసినా ప్రయోజనం ఉండదని వాపోతున్నారు. ప్రస్తుతమున్న భవనం వద్ద ఇరుకుగా ఉంటుందని, ఇప్పటికైనా భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో విశాలంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రూ.5లక్షలు మంజూరయ్యాయి

రామన్నగూడెం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.5లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో భవనంలో శిథిలావస్థకు చేరిన స్లాబ్‌ను తొలగించి నూతన స్లాబ్ వేయనున్నాం. గోడలు, పిల్లర్లు బాగానే ఉన్నాయి.

– బాబురావు, పీఆర్ ఏఈ

నూతన భవనం నిర్మించాలి

గ్రామంలో శిథిలావస్థలకు చేరిన గ్రామపంచాయతీ భవనం స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలి. అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు మాత్రం కేవలం స్లాబ్ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది సరైంది కాదు. రానున్న రోజుల్లో పిల్లర్లు, గోడలు త్వరగా దెబ్బతిని ప్రజాధనం దుర్వినియోగం అయ్యే అవకాశముంది.

– ఆకాష్, గ్రామస్తుడు

రోస్టర్ ప్రకారం పదోన్నతులు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాథోడ్

ఆత్మకూరు (ఎస్): ప్రమోషన్లలో రిజర్వేషన్ అనే రాజ్యాంగ సూత్రానికి విరుద్ధమైన అడక్వసీ అనే పదాన్ని వెంటనే తొలగించి రోస్టర్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీపీ.రాథోడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమోషన్‌ల్లో అడక్వసీ అనే పదం పెన్ మెరిట్‌ను సైతం రిజర్వేషన్ పోస్టుగానే చూపించడం కోసం తెచ్చిన పదమని, దీనిని ప్రభుత్వం వెంటనే తొలగించి ఎస్సీ, ఎస్టీలకు ప్రతి ఖాళీ పోస్టుల్లో రోస్టర్ ప్రకారం రిజర్వేషన్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మల్టీ జోన్-2లో ఆగిపోయిన లోకల్ బాడీ హెచ్ఎంల పదోన్నతి పోస్టులు, టెట్‌తో సంబంధం లేకుండా ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కాశీనాథ్ రాథోడ్, ధారాసింగ్ రాథోడ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సోమాని నాయక్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, సంఘం పటాన్‌చెరు డివిజన్ ఆర్థిక కార్యదర్శి వినోద్‌కుమార్, సంగారెడ్డి జిల్లా నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి : రైతులు సకాలంలో పంట రుణాలకు సంబంధించిన వడ్డీని చెల్లించి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. మార్చి 2023నుంచి సెప్టెంబర్ 2023వరకు ఆరు నెలల కాలంలో సొసైటీ రూ.12.50కోట్ల ఆర్థిక లావాదేవీలను నిర్వహించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ రైతులకు పంట రుణాలను మాఫీ చేశారని, సొసైటీ పరిధిలో 527మంది రైతులకు రూ.1.70కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. సొసైటీ ద్వారా వచ్చే ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ మోడెం శ్రీలత, డైరెక్టర్లు రామచంద్రు, మల్లయ్య, మజీదు, భిక్షంరెడ్డి, రామనర్సమ్మ, ఇదప్ప, పూలమ్మ, యాకయ్య, రవీందర్ రెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం



నూతనకల్ : సభ్యత్వం అందజేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు



మద్దిరాల : సభ్యత్వాన్ని అందజేస్తున్న సుభాని

నూతనకల్ : విద్యా, ఉపాధ్యాయ రంగాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం టీపీటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌కెఎం సుభానీ అన్నారు. శనివారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బదిలీలు, ప్రమోషన్లపై ఉన్న కేసులను ఎత్తివేసి అర్హులైన వారికి ప్రమోషన్లు, బదిలీలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు, పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల వీరన్న, బండారు శ్రీనివాస్, శిరగాని యాకయ్య, రుద్రం మహేందర్, దీకొండ మహేష్, మధుకర్, మల్లికార్జున్, రవి, సవీందర్‌రెడ్డి, షాబుద్దీన్, రజిత, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లు, బదిలీలు వెంటనే కల్పించాలి

మద్దిరాల : అర్హులైన వారికి ప్రమోషన్లు, బదిలీలను వెంటనే చేపట్టాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌కెఎం సుభానీ అన్నారు. శనివారం మండల పరిధిలోని గోరెంట్ల, పోలుమల్ల ప్రభుత్వ పాఠశాలలో మద్దిరాల, నూతనకల్లు మండలాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్ని సభ్యత్వాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. నూతన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని అన్నారు. పీఆర్సీ బకాయిలను, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలు, ప్రమోషన్లపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల వీరన్న, జిల్లా కార్యదర్శి శిరగాని యాకయ్య, బండారి శ్రీనివాస్, నూతనకల్లు, మద్దిరాల మండల బాధ్యులు రుద్ర మహేందర్, దీకొండ మహేష్, గడగోజు మధుకర్, మల్లికార్జున్, రవి, శాస్త్రీ, సరేందర్‌రెడ్డి, సుధాకర్, షాబుద్దీన్, రజిత, కృష్ణవేణి, స్నేహలత, కవిత, కెనడి, నాగయ్య, శ్రీనయ్య, వెంకన్న, పూర్ణాచారి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’లో పొరపాట్లు జరిగితే సరిదిద్దుతాం

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి పక్కన ఎంపీ బడుగుల లింగయ్య, అధికారులు

ఆత్మకూర్ (ఎస్) : గృహలక్ష్మి పథకంలో పొరపాట్లు జరిగితే సరిదిద్దుతాం.. కానీ సూర్యాపేట నియోజకవర్గంలో రౌడీయిజం చేస్తామంటే సహించేది లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నెమ్మికల్‌లో 625మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఇక్కడ కొందరు రౌడీరాజ్యం తీసుకురావాలని, రౌడీయిజం చెలాయించాలని చూస్తున్నారని, అటువంటి వారిని తాను సహించనన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన అన్ని వసతులు కల్పించామన్నారు. నియోజకవర్గంలో సుమారు 6వేల నుంచి 7వేల మంది గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులు ఉంటారని సర్వేలో వెల్లడైందన్నారు. ప్రస్తుతం మొదటి విడతగా 3వేల ఇళ్లను మంజూరు చేసే దిశగా ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. ఇళ్లు రాని వారు ఎలాంటి కలత చెందాలిసిన పనిలేదని, నిజమైన అర్హులకు గృహలక్ష్మి పథకం తప్పక అందుతుందని హామీ ఇచ్చారు. ఈ పథకం ఒక్కరోజుతో పోయేది కాదని, ఇది నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా పొరపాట్లు జరిగితే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. నాయకులు, అధికారుల వద్ద తప్పు జరిగినట్లు తేలితే సహించబోనని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ సీఈఓ సురేష్, ఎంపీపీ మర్ల స్వర్ణలతచంద్రారెడ్డి, సర్పంచ్ గంపల సతీష్, ఎంపీటీసీ ఎడవెల్లి ముత్తయ్య, వైస్ఎంపీపీ నేరెళ్ల వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, పీఏసీఎస్ వైస్ బొల్లె జానయ్య, బత్తుల ప్రసాద్, గుంషావలీ, బ్రహ్మం, జాటోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కందగట్ల నాయకుల బాహాబాహీ..!

గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మంత్రి జగదీష్‌రెడ్డి పట్టాలు పంపిణీ చేసి వెళ్లిన అనంతరం మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇరువర్గాలు బాహాబాహీకి దిగాయి. కందగట్ల సర్పంచ్ ముద్దం శేషమ్మ కుమారుడు ముద్దం మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొల్లె జానయ్య ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అక్కడే ఉన్న లబ్ధిదారులు, మండల నాయకులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను సముదాయించారు.

యేసురత్నం మృతికి మంత్రి నివాళి



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని చర్చ్ ఆఫ్ క్రైస్ట్- చర్చ్, ఐబీఎస్ బైబిల్ స్కూల్ డైరెక్టర్ వంగాల యేసురత్నం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో స్థానికంగా ఆయన మృతదేహాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శనివారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సూర్యాపేట జిల్లా క్రైస్తవ సంఘాల గౌరవ అధ్యక్షుడు నంద్యాల దయాకర్‌రెడ్డి, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్, రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇరుగు సాంసన్, తెలంగాణ బాప్టిస్ట్ కన్వెన్షన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.ప్రభుదాస్, పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చైర్మన్ మామిడి సామ్సన్, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా నాయకులు పూర్ణశశికాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు, తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ గౌరవ అధ్యక్షులు వంగల దానియేలు, బొజ్జ ప్రశాంత్, పాస్టర్ మిట్టగడుపుల పురుషోత్తం, పాస్టర్ మామిడి కృష్ణ, జిల్లా ఎలక్షన్ కమిటీ చైర్మన్ సాయిని జాకబ్, టౌన్ అధ్యక్షులు మీసాల ప్రభుదాస్, ఫాదర్ మరియన్న పాల్గొన్నారు.

సత్యహరిశ్చంద్ర నాటకాన్ని విజయవంతం చేయాలి



కరపత్రం విడుదల చేస్తున్న కళాకారులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో జ్యోతి యువజన నాట్య కళామండలి నెమ్మికల్ కళాకారులతో ఆదివారం సాయంత్రం నిర్వహించే సత్య హరిశ్చంద్ర పద్య నాటకాన్ని విజయవంతం చేయాలని జ్యోతి యువజన నాట్య కళామండలి సభ్యుడు బెల్లంకొండ యాదగిరిగౌడ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నాటకానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణ గౌడ్ తల్లిదండ్రులు శ్రీరాములు, వీరభద్రమ్మల జ్ఞాపకార్థం ఈ హరిచంద్ర పద్య నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి జగదీష్‌రెడ్డి హాజరుకానున్నారని, కళాకారులు కళాభిమానులు అధిక సంఖ్యలో విచ్చేయాలని కోరారు. సమావేశంలో వేల్పుల వెంకన్న, ఎడవెల్లి చిన ముత్తయ్య, గంపల దావీదు, జలగం ముత్తయ్య, ఏలి నారాయణ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరి ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం



న్యూట్రీషన్ కిట్స్ అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

నూతనకల్ : ప్రతిఒక్కరి ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు న్యూట్రీషన్ కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. గర్భందాల్చిన ప్రతిఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం న్యూట్రీషన్ కిట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మండల వైద్యాధికారి కీసర అశ్రితారెడ్డి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన పీఆర్సీని ప్రకటించాలి

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. బకాయిపడిన డీఆర్‌లను మంజూరు చేయాలని, కార్పొరేషన్ ఆస్పత్రుల్లో ఈహెచ్ఎస్ నగదు రహిత విధానాన్ని అమలు చేయాలన్నారు. ఆయన వెంట పులుసు పుల్లయ్య, రవీందర్‌రెడ్డి,దాసు ఉన్నారు.

కారు బోల్తా.. పలువురికి స్వల్పగాయాలు

నాగారం : సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటన శనివారం రాత్రి నాగారంబంగ్లా వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట వైపు నుంచి హన్మకొండకు వెళ్తున్న కారు మండల పరిధిలోని నాగారంబంగ్లా పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె శనివారం మూడో రోజుకు చేరింది. ఈ సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సీఎం కేసీఆర్ రూ.2వేల వేతనం పెంచుతానని హామీ ఇచ్చి నేటికి అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. జీఓ నంబర్ 8 ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఏజెన్సీలకి గ్యాస్ సప్‌లై చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు అమ్మని, వెంకటమ్మ, సరస్వతి, మానస, ధనమ్మ, పద్మ, గోవిందమ్మ, సాయమ్మ, రోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



మాట్లాడుతున్న ఎంఈఓ బాలునాయక్

నాగారం : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాధికారి బి.బాలునాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్‌లో ఇంటర్ విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యాసాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్ఐ జి.ముత్తయ్య, ప్రిన్సిపల్ కుంట రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న ఆర్పీలు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీల్లో రిసోర్స్‌పర్సన్‌గా పనిచేస్తున్న ఆర్పీలందరికీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గౌరవ వేతనం రూ.2వేలు పెంచడంతో స్థానిక మున్సిపాలిటీలోని ఆర్పీల యూనియన్ సభ్యులు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ చిత్రపటాలకు శనివారం స్థానికంగా పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దూపటి రవి, సందీప్ నేత, యాకూబ్‌నాయక్, ఆర్పీ యూనియన్ అధ్యక్షురాలు నీర్మాల పద్మ, ప్రధాన కార్యదర్శి విమల, ఆర్పీలు, మాణిక్యమ్మ, విజయ, జ్యోతి, రమా, లక్ష్మి, నాగేంద్ర, సుకన్య, కవిత పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



చేరిన వారికి కండువాలు కప్పుతున్న నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన పలువురు వివిధ పార్టీల నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొప్పుల సోమిరెడ్డి, కుంభం నాగరాజు, పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

గణనాథులకు ప్రత్యేక పూజలు

నాగారం : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని డి.కొత్తపల్లిలో వినాయకుడి వద్ద వైస్ఎంపీపీ గుంటకండ్ల మణిమాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్-ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, గుంటకండ్ల ముకుందారెడ్డి, బెల్లి సైదులు, లింగయ్య, భిక్షులు ఉన్నారు.

పసునూర్‌లో గణేశ్ శోభాయాత్ర

మండలంలోని పసునూర్‌లో ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గణేశ్ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పెద్ద చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, కమటం శ్రీనివాస్, వెంకటయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

డీఓపీను కలిసిన న్యాయవాదులు



డీఓపీకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : సూర్యాపేట కోర్టు న్యాయవాదులు రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ (డీఓపీ) జి.వైజయంతిని శనివారం హైదరాబాద్‌లోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నాతీ సవీందర్ కుమార్, అయోధ్య, కొంపెల్లి లింగయ్య, మీలా రమేష్ తదితరులు ఉన్నారు.

పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో మేరీ మాటీ.. మేరా దేశ్ ర్యాలీ

అర్వపల్లి : అమరవీరుల త్యాగాలకు గుర్తుగా తపాల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో శనివారం మేరీ మాటీ...మేరా దేశ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, దేశ సైనికుల ఇళ్లకు వెళ్లి వారి ఇళ్ల నుంచి మట్టిని సేకరించారు. ఈ మట్టిని ఢిల్లీకి పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట ఈస్ట్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ గౌని సురేష్, మేలోవర్స్ అప్పయ్య, ఆంజనేయులు, బీపీఎం కతురోజు రామాచారి, కందగట్ల ఏబీపీఎం కృష్ణంరాజు, పోస్టల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి పాఠశాలలో ఎల్లో డే

అర్వపల్లి : మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో శనివారం ఎల్లో డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు పసుపు పచ్చని ప్రాముఖ్యతను తెలియజేసేలా పసుపు పచ్చ రంగు బొమ్మలు ధరించారు. అలాగే పసుపు పచ్చని ఫలాలు, పూలు ఆరోగ్యానికి మంచిదని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా పాఠశాలలో అబాకస్ పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొలిశెట్టి లక్ష్మయ్య, పాఠశాల కరస్పాండెంట్ విపిన్‌కుమార్, ఇన్‌చార్జ్ గిరిజ, ఉపాధ్యాయులు ఎలిజబెత్, చంద్రశేఖర్, సంతోష, రజిత, నిఖిత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.